## క్లుప్తంగా

### యోగా కేంద్రంలో వివిధ కార్యక్రమాలు

నెల్లూరు(బృందావనం): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని మహర్షి మహేష్‌యోగి భావాతీత ధ్యాన యోగా కేంద్రంలో వివిధ కార్యక్రమాలను ముత్యాల రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గీతా వైభవ్ ట్రస్ట్ నిర్వాహకులు నజీర్ బాషా, యోగామిత్ర మండలి సభ్యులు ప్రసన్న, కావ్యశ్రీ, శాస్త్రి, రాజేంద్ర, శశి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి



చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రమిస్తున్న నేతలు

నెల్లూరు(టౌన్): జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నారాయణరాజు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని నగరంలోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు రఘురామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసు, కార్యదర్శి శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీ వాకర్స్‌కు సత్కారం



నెల్లూరు రూరల్: పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జెడ్పీ వాకర్స్ సభ్యులను ఆదివారం సత్కరించారు. నిండు నూరేళ్ల వర్థిల్లు కార్యక్రమంలో భాగంగా నవంబర్‌లో జన్మించిన వాకర్స్ డిప్యూటీ గవర్నర్ మెట్టు సుధాకర్‌రెడ్డి, సభ్యులు బాలసుబ్రహ్మణ్యం, శివశంకరయ్య, శ్రీనివాసులు, ఆస్ట్రేలియా వెళ్లనున్న ప్రసాద్, హర్షవర్థిని దంపతులను సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఖాజామస్తాన్, చెంచయ్య, కృష్ణయ్య, రాజగోపాల్, సుజన, నీరజమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అత్యవసర వైద్యంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరాజు

నెల్లూరు సిటీ: అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్న వారికి ఏ విధంగా వైద్యం అందించాలనే అంశమై నగరంలోని ఎంజీబీ మాల్లో అవగాహన కార్యక్రమాన్ని కిమ్స్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయిన వ్యక్తిని కాపాడే విషయమై సీపీఆర్ ప్రక్రియను వైద్యులు చేసి చూపించారు. హాస్పిటల్ చీఫ్ కార్డియాలజిస్ట్ శ్రీనివాసరాజు, కార్డియాలజిస్ట్ సాహెబ్‌పీర్, వైద్యులు లక్ష్మీదుర్గ, జగదీష్, అశోక్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.


### నేత్రపర్వంగా సహస్రదీపాలంకరణ సేవ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని వెంకటేశ్వరపురంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్రదీపాలంకరణ సేవను ఆదివారం నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి ఆలయంలో దీపాలను వెలిగించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎం నేతల నిరసన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన ప్రధాని నరేంద్రమోదీ తిరుపతి పర్యటనను వ్యతిరేకిస్తూ నిరసనను సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టారు. ముత్తుకూరు గేట్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నేతలు మాదాల వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, బత్తల కృష్ణయ్య, సతీష్, కిన్నెరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కమనీయం.. కార్తీక దీపోత్సవం



నెల్లూరు(బారకాసు): గోమతినగర్‌లోని సత్యసాయి మందిరంలో కార్తీక దీపోత్సవాన్ని వేడుకగా ఆదివారం నిర్వహించారు. మందిర ప్రాంగణంలోని శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. మందిర గౌరవాధ్యక్షుడు మురళీకృష్ణ, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కొండా శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కనులపండువగా మహా కార్తీక దీపోత్సవం



మహిళల కోలాట ప్రదర్శన



కార్తీక దీపోత్సవానికి హాజరైన భక్తులు

నెల్లూరు(బృందావనం): సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయ సమీపంలోని గణేశ్ ఘాట్ వద్ద మహా కార్తీక దీపోత్సవాన్ని సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. స్వర్ణాల చెరువు వద్ద గల స్వర్ణలింగేశ్వరస్వామి సన్నిధిలో శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం గో పూజతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఘాట్ వద్ద అరుణాచలేశ్వరుడి అగ్నిలింగాన్ని తాత్కాలికంగా ప్రతిష్ఠించి విశేష పూజలు చేశారు. అరుణాచలేశ్వరుడికి భక్తులు తమ స్వహస్తాలతో అభిషేకాలను నిర్వహించారు

**దేవదేవేరుల కల్యాణోత్సవాలు**

పార్వతీ, పరమేశ్వరులు.. శ్రీరామచంద్రమూర్తి, సీతాదేవి.. కృష్ణుడు, రుక్మిణీ, సత్యభామ.. వెంకటేశ్వరస్వామికి కల్యాణ మహోత్సవాలను కనులపండువగా నిర్వహించారు. 1008 మంది మహిళా భక్తులతో కార్తీక దీపోత్సవ శోభాయాత్రను సాయంత్రం చేపట్టారు. అనంతరం ఆకాశ దీపాన్ని వెలిగించారు. తదుపరి గంగాహారతిని నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగను పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వినోద్‌కుమార్ బృంద ఆధ్వర్యంలో భక్తిగీతాలాపన.. చెన్నైకి చెందిన శ్రావణ్ బృందంతో భక్తి సంగీత కచేరిని నిర్వహించారు. శృంగవృక్షం పీఠాధిపతి సాయిదత్త నాగానందస్వామి అనుగ్రహభాషణ చేశారు. స్వర్ణభారత్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, టీటీడీ వేదపండితుడు వేదగిరి ఫణిశర్మ, సింహపురి కార్తీక దీపోత్సవ సమితి నిర్వాహకులు డాక్టర్ వెన్నెల, సుజాత, బయ్యా మల్లిక, కోడూరు జయరామ్, సుబ్రహ్మణ్యం, ముక్కాల వ్యాసప్రసాద్, సురేంద్రరెడ్డి, శ్రీకంఠం రమణయ్య, కోడూరు జయప్రద, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, వంశీధర్‌రెడ్డి, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



దీపాలను వెలిగిస్తున్న భక్తులు



విశేషాలంకారంలో దేవదేవేరులు




కార్యక్రమానికి హాజరైన దీపా వెంకట్

### మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(దర్గామిట్ట): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్యను జేసీ కూర్మనాథ్ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. తిరుపతి వెళ్తూ మార్గమధ్యలో నగరంలోని ఓ హోటల్‌కు వచ్చిన ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఆర్డీఓ మలోల తదితరులు పాల్గొన్నారు.

### వక్కలతో శివలింగం



నెల్లూరు(బృందావనం): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని నగరంలోని భక్తవత్సలనగర్‌కు చెందిన కార్పెంటర్ శ్రీనివాసులు వక్కలతో శివలింగాన్ని తీర్చిదిద్దారు. 180 వక్కలను వినియోగించి.. 15 అంగుళాల ఎత్తు.. 10 అంగుళాల వెడల్పుతో రూపాన్ని తీర్చిదిద్దానని చెప్పారు.

# బీటీఏ కార్యవర్గ ఎన్నిక



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు(పొగతోట): బీటీఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మనోజ్‌కుమార్, చిట్టేటి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో బీటీఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీటీఏ గౌరవాధ్యక్షుడిగా మోహన్‌రావు, అసోసియేట్ అధ్యక్షులుగా వెంకట్రావు, వేణుగోపాల్, దాసు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ముసలయ్య, సాల్మన్, ఆంథోనీ, అదనపు ప్రధాన కార్యదర్శులుగా మాల్యాద్రి, రామకృష్ణ, మహేంద్ర, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రామారావు, మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ప్రకాష్‌బాబు, సుబ్రహ్మణ్యం, ఆడిట్ సెక్రటరీగా సాయిరాజ్, మహిళా కార్యదర్శిగా మేరీస్టెల్లా, ప్రచార కార్యదర్శులుగా రామచంద్ర, చక్రవర్తి ఎన్నికయ్యారు.

# ఆపస్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు



నెల్లూరు(టౌన్): ఆపస్ రాష్ట్ర గౌరవ సలహాదారుడిగా జిల్లాకు చెందిన రమేష్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడలోని ఆపస్ రాష్ట్ర కార్యాలయంలో కార్యవర్గ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర సహాధ్యక్షుడిగా చక్రపాణి, కార్యదర్శులుగా వెంగయ్య, రామకృష్ణ, అన్నపూర్ణమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చంద్రమౌళిని ఎన్నుకున్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



జెడ్పీ కార్యాలయంలో..



కార్పొరేషన్ కార్యాలయంలో..

నెల్లూరు(పొగతోట): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నగరంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- నగరంలోని జెడ్పీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జెడ్పీ సీఈఓ చిరంజీవి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. పరిపాలనాధికారులు విజయరాణి, వసంత, ఉద్యోగి లక్కాకుల పెంచలయ్య పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కమిషనర్ వికాస్ మర్మత్ నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

- సుబేదారుపేటలోని మెప్మా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మెప్మా పీడీ రవీంద్ర, అంకయ్య, సుధాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఈ విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (టెక్నికల్) శేషాద్రి బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సురేష్, రవినారాయణ, అసిస్టెంట్ ఇంజినీర్లు అనిల్, నరసింహరావు, సీనియర్ అసిస్టెంట్లు ప్రకాష్, శశి తదితరులు పాల్గొన్నారు.

- వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.
- ఆటోనగర్‌లోని ఏపీ రెసిడెన్షియల్ ముస్లిం మైనార్టీ పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేవీవీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీహరి, వేణుగోపాల్, రత్నకుమార్, సురేష్‌కుమార్, చక్రపాణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.
- రాజ్యాంగ విలువలను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, ఎస్సీ, బీసీ మైనార్టీ రాష్ట్ర మహిళాధ్యక్షురాలు సోను పేర్కొన్నారు. వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, నేతలు గోపాల్, గౌస్, జలీల్, షాకీర్, రియాజ్, రసూల్, చిన్నా, ధనలక్ష్మి, శ్రీలేఖ, ఉషా తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(టౌన్): బీవీనగర్‌లోని కేఎన్నార్ మున్సిపల్ హైస్కూల్లో ఎన్‌సీసీ.. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని 10 ఆంధ్రా నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీవీనగర్‌లోని నిర్మల్ హృదయ్ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఎయిర్‌ఫోర్స్ విశ్రాంత అధికారి కోటేశ్వరరావు, ఎన్‌సీసీ అధికారి నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): పొగతోటలోని కళాలయ లా పాయింట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వాహకురాలు గూడూరు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్రాంత ఎస్పీ మధుసూదన్‌రావు, జయశ్రీ దంపతులు, న్యాయవాదులు శ్రీహరి, సుబ్రహ్మణ్యం, రమణ, న్యాయ విద్యార్థులు సాహితి, మనస్వి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ భవన్‌లో..



కేఎన్నార్ స్కూల్లో..



ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో..



కార్తీక దీపాన్ని వెలిగిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

### భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

కార్తీక పౌర్ణమిని నగరంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆదిదంపతుల ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, క్షీరాభిషేకాలు, విశేష పూజలు తదితరాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కార్తీక దీపాలను భక్తులు వెలిగించి శివపార్వతులకు ప్రణమిల్లారు.

– నెల్లూరు(బృందావనం)



శబరి శ్రీరామక్షేత్రంలో సహస్రదీపాలంకరణ



మూలస్థానేశ్వరాలయంలో..

### గంగమ్మ ఆలయంలో పూజలు



నెల్లూరు రూరల్: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పడారుపల్లిలోని గంగమ్మ ఆలయంలో విశేష పూజలను ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పొంగళ్లు పెట్టి నైవేద్యాలను సమర్పించారు. పల్లకిసేవను నిర్వహించారు. ఉభయకర్తలుగా కాకు సుధాకర్, పద్మావతి, కామయ్య, సౌమ్య దంపతులు వ్యవహరించారు. ఆలయ కమిటీ నిర్వాహకుడు కాకుటూరు శ్రీహరి పర్యవేక్షించారు.

### దంత సంరక్షణపై అవగాహన



నెల్లూరు(బృందావనం): ఆచారివీధిలోని నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో నెలవారీ సమావేశాన్ని ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. దంత సంరక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలపై వైద్యురాలు లహరి అవగాహన కల్పించారు. నవంబర్‌లో జన్మదినాన్ని జరుపుకొంటున్న సీనియర్ సిటిజన్లను సత్కరించారు. భగవద్గీత ట్రస్ట్ సభ్యురాలు సుష్మ, అసోసియేషన్ కార్యదర్శి చుండూరు కృష్ణమూర్తి, కోశాధికారి అద్దేపల్లి సుబ్బారావు, సుబ్బయ్య, ప్రభాకర్‌రావు, సత్యనారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.

# నగరవనం అభివృద్ధికి చర్యలు

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మొక్కలకు నీరు పోస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు రూరల్: కొత్తూరు సమీపంలో ఏర్పాటు చేసిన నగరవనం అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరవనాన్ని ఆదివారం సందర్శించిన ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీని ద్వారా నెల్లూరు నగర వాసులకు ఎంతో ఆహ్లాదం అందుతుందని చెప్పారు. త్వరలోనే ప్రారంభించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. అనంతరం నగరవనంలోని పలు విభాగాలను ఆయన పరిశీలించారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డీఎఫ్ఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని, సీఎంను కలిసిన ఎమ్మెల్సీ





తిరుపతికి విచ్చేసిన ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం అపూర్వ స్వాగతం పలికారు.

– నెల్లూరు(సెంట్రల్)

### దాడికి పాల్పడటం దారుణం

నెల్లూరు(పొగతోట): చెముడుగుంట వీఆర్వో జుబేర్ అహ్మద్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

### బాధ్యతగా పనిచేయండి

కోవూరు : మండలంలోని బూత్ లెవల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలని తహసీల్దార్ పద్మజ అన్నారు. కోవూరు తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల వివరాల పరిశీలన కార్యక్రమం ఆదివారం చేపట్టారు.